ChimataMusic.com

# సిపాయీ.. ఓ.. సిపాయీ..

**చిత్రం: అక్బర్ సలీం అనార్కలి (1979)**

**పాడినవారు: Md రఫి, P సుశీల**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: C రామచంద్ర**

---

**పల్లవి:**

సిపాయీ.. సిపాయీ..

సిపాయీ.. సిపాయీ..

నీకై ఎంత ఎంత వేచి వేచి ఉన్నానో..

ఈ వాలుకనులనడుగు అడుగు చెపుతాయీ!!

సిపాయీ.. ఓ.. సిపాయీ..

హసీనా.. ఓ.. హసీనా..

నీకై ఎంత ఎంత వేగి వేగి పోయానో..

ఈ పూలమనసునడుగు అడుగు ఇకనైనా!!

హసీనా.. ఓ.. హసీనా..

**చరణం 1:**

జడలోని మల్లెలు జారితే.. నీ ఒడిలో ఉన్నాననుకున్నా..

చిరుగాలిలో కురులూగితే.. చిరుగాలిలో కురులూగితే..

నీ చేయి సోకెనని అనుకున్నా!!

ఆ.. మల్లెలలో కదలాడినవి నా కలవరింపులే..

ఆ గాలిలో చెలరేగినవి.. ఆ గాలిలో చెలరేగినవి..

నా నిట్టూరుపులే!!

హసీనా.. ఓ.. హసీనా..

నీకై ఎంత ఎంత వేచి వేచి ఉన్నానో..

ఈ వాలుకనులనడుగు అడుగు చెపుతాయీ!!

సిపాయీ.. ఓ.. సిపాయీ..

<u>**చరణం 2:**</u>

తడి ఇసుకను గీసిన గీతలు.. అల తాకితే మాసి పోతాయి..

ఎదలోన వ్రాసిన లేఖలు.. ఎదలోన వ్రాసిన లేఖలు..

బ్రతుకంతా వుండి పోతాయి!!

ఆ.. లేఖలలో ఉదయించినవి నా భాగ్యరేఖలే..

మన ఊపిరిలో పులకించినవి.. మన ఊపిరిలో పులకించినవి..

వలపు వాకలే!!

సిపాయీ.. ఓ.. సిపాయీ..

నీకై ఎంత ఎంత వేగి వేగి పోయానో..

ఈ పూలమనసునడుగు అడుగు ఇకనైనా!!

హసీనా.. ఓ.. హసీనా..

సిపాయీ.. ఓ.. సిపాయీ..

హసీనా.. ఓ.. హసీనా..